క్లుప్తంగా

నేడు చియ్యపాడులో వైద్య శిబిరం

చాపాడు: మండలంలోని చియ్యపాడు గ్రామంలో బుధవారం ఫ్యామిలీ డాక్టర్ వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు మండల వైద్యాధికారి డాక్టర్ రాజేష్‌కుమార్ తెలిపారు. శిబిరంలో రోగులకు అన్ని రకాలైన వైద్య పరీక్షలు నిర్వహించి, మందులు పంపిణీ చేస్తామని పేర్కొన్నారు. ఈ అవకాశాన్ని స్థానికులుబ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

క్రీడలతో మానసికోల్లాసం



బాస్కెట్ బాల్ ఆడుతున్న విద్యార్థులు

ప్రొద్దుటూరు కల్చరల్: క్రీడలతో మానసికోల్లాసంతో పాటు శారీరక ధృడత్వం కలుగుతుందని ఎస్‌సీఎస్ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జి.చంద్రశేఖర్ పేర్కొన్నారు. లింగాపురంలోని రాయలసీమ వ్యాయామ విద్య కళాశాలలో విద్యార్థులకు అంతర్గత బాస్కెట్ పోటీలను మంగళవారం చంద్రశేఖర్ ప్రారంభించారు. ఈ రోజు హయ్యర్ హౌస్ టీం, స్ట్రాంగర్ హౌస్ టీంల మధ్య బాస్కెట్ బాల్ పోటీలు జరిగాయి. ఆర్‌సీపీఈ కళాశాల డాక్టర్ ఎస్‌వీ రవిశంకర్, డాక్టర్ బి.రామసుబ్బారెడ్డి, ఫిజికల్ డైరెక్టర్ విశాల్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

కుక్కల దాడిలో ఇద్దరికి గాయాలు

బద్వేలు అర్బన్: పట్టణంలోని పలు ప్రాంతాల్లో మంగళవారం పిచ్చికుక్కలు స్వైరవిహారం చేశాయి. ఈ ఘటనల్లో ఇరువురికి గాయాలయ్యాయి. పట్టణంలోని మెయిన్‌బజార్, అబ్బరాతివీధిలో పిచ్చికుక్కలు దాడులు చేయడంతో మెయిన్‌బజార్‌కు చెందిన కోట సాత్విక్, అబ్బరాతివీధికి చెందిన మేకల రుత్విక్‌లు గాయపడ్డారు. బాధితులు ప్రభుత్వాసుపత్రిలో చికిత్స చేయించుకున్నారు.

ప్రశాంత ఎన్నికలకు చర్యలు



కవాతు చేస్తున్న కేంద్ర బలగాలు

రాజుపాళెం: గ్రామాల్లో ప్రశాంత వాతావరణంలో సార్వత్రిక ఎన్నికలు జరిగేలా చర్యలు తీసుకుంటున్నామని ప్రొద్దుటూరు రూరల్ సీఐ రమణారెడ్డి పేర్కొన్నారు. మండలంలోని కొర్రపాడు, వెలవలి, తొండలదిన్నె, టంగుటూరు గ్రామాల్లో కేంద్ర బలగాలతో కవాతు నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ గ్రామాల్లో ఏమైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకొస్తే పరిష్కరించేందుకు కృషి చేస్తామన్నారు. ప్రతి ఒక్కరూ ఓటు హక్కు వినియోగించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఎస్ఐ తులసీ నాగప్రసాద్, ఏఎస్ఐ సిద్ధయ్య, పోలీసులు పాల్గొన్నారు.

నవోదయకు విద్యార్థి ఎంపిక

కలసపాడు: మండలంలోని కొండపేట గ్రామానికి చెందిన ఉపాధ్యాయుడు పాలకొలను రామచంద్రారెడ్డి కుమారుడు రామచరితార్థరెడ్డి జవహర్ నవోదయ విద్యాలయం నిర్వహించిన ప్రవేశపరీక్షలో 6వ తరగతికి అర్హత సాధించారు. రామచరితార్థరెడ్డి సీటు సాధించడం అభినందనీయమని ఎస్టీయూ రాష్ట్ర అదనపు ప్రధాన కార్యదర్శి పి.రమణారెడ్డి తెలిపారు.

పాలిసెట్‌కు ఉచిత శిక్షణ

బద్వేలు అర్బన్: పాలిటెక్నికల్ ప్రవేశ పరీక్ష పాలిసెట్‌కు స్థానిక ఎస్‌వీసీఎం పాలిటెక్నికల్ కళాశాలలో ఉచిత శిక్షణ ఇస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ ఎం.చంద్రమోహన్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 25 వరకు ఈ శిక్షణ ఇస్తామని చెప్పారు. విద్యార్థులకు శిక్షణతో పాటు మెటీరియల్ కూడా ఉచితంగా పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. ఈ అవకాశాన్ని బద్వేలు ప్రాంత విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. పూర్తి వివరాలకు 9912342037, 9848866247 నంబర్లను సంప్రదించాలని కోరారు.

ఘనంగా ఆరాధనోత్సవం

సింహాద్రిపురం : మండలంలోని శ్రీలక్ష్మివెంకటేశ్వరస్వామి ఆలయంలో మంగళవారం 41 రోజుల మండల ఆరాధనోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. మండల ఆరాధనలో భాగంగా శ్రీమహాగణపతి, శ్రీదేవిభూదేవి సమేత శ్రీవెంకటేశ్వర స్వామి ధ్వజకలశ, నవగ్రహ, విగ్రహ పూజాది కార్యక్రమాలు నిర్వహించారు. బాలాజీశర్మ బృందం పూజలు చేసింది. అనంతరం శ్రీవెంకటేశ్వర స్వామి కల్యాణం కమనీయంగా జరిగింది. భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. సాయంత్రం స్వామివార్ల ఉత్సవ విగ్రహాలను ఘనంగా గ్రామోత్సవం నిర్వహించారు.

టీడీపీ కోడ్ ఉల్లంఘన

పులివెందుల రూరల్ : ఎన్నికల కమిషన్ ఆదేశాలను టీడీపీ నాయకులు ఏమాత్రం పట్టించుకోకుండా కోడ్‌ను ఉల్లంఘిస్తున్నారు. పులివెందుల పట్టణంలో టీడీపీకి సంబంధించిన కార్యకర్తలు ద్విచక్ర వాహనాలకు కడప టీడీపీ ఎంపీ అభ్యర్థి భూపేశ్‌రెడ్డి స్టిక్కర్లను అతికించుకుని ఎన్నికల కోడ్‌ను ఉల్లంఘిస్తున్నారు. టీడీపీ కార్యకర్తలు కోడ్ ఉల్లంఘిస్తున్నా అధికారులు ఎవరూ పట్టించుకోవడం లేదు. ఎన్నికల కోడ్ టీడీపీ వారికి వర్తించదా? అని పలువురు ప్రశ్నిస్తున్నారు.

చంద్రబాబు హామీలను ప్రజలు నమ్మరు

ఎమ్మెల్యే శెట్టిపల్లె రఘురామిరెడ్డి



మాట్లాడుతున్న ఎమ్మెల్యే శెట్టిపల్లె రఘురామిరెడ్డి

మైదుకూరు: ఈ ఎన్నికల్లో ఆరు హామీలు అంటూ ప్రచారం చేసుకుంటున్న మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు హామీలను ప్రజలు నమ్మరని ఎమ్మెల్యే శెట్టిపల్లె రఘురామిరెడ్డి తెలిపారు. వృద్ధులు, దివ్యాంగులు, వితంతువులకు సకాలంలో పింఛన్ అందక ఇబ్బందులు పడితే వారి ఉసురులో చంద్రబాబు కొట్టుకుపోతారని హెచ్చరించారు. మైదుకూరులోని వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో మంగళవారం ఆయన మాట్లాడుతూ వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం 58 నెలలుగా సామాజిక పింఛన్లు పంపిణీ చేస్తోందని పేర్కొన్నారు. చంద్రబాబు హయాంలో జన్మభూమి కమిటీలు సిఫారసు చేసిన వారికే పింఛన్లు, సంక్షేమ పథకాలు అందజేశారని విమర్శించారు. టీడీపీ ప్రభుత్వంలో పంచాయతీ, మున్సిపల్ కార్యాలయల చుట్టూ లబ్ధిదారులు తిరిగేవారని, ఇది గమనించిన వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి కాగానే వలంటీర్లు, సచివాలయ వ్యవస్థ ఏర్పాటు చేసి ఒకటో తేదీనే ఇంటి వద్దకే వెళ్లి వలంటీర్లతో పింఛన్ ఇచ్చే ఏర్పాటు చేశారని కొనియాడారు. ఎన్నికలకు ముందు ఇంటి వద్దకే వెళ్లి పింఛన్ అందిస్తే ముప్పు వాటిల్లుతుందనే అక్కసుతోనే చంద్రబాబు ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేయించారని ఆరోపించారు.

వైఎస్సార్‌సీపీ విజయాన్ని ఆపలేరు

సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నేతృత్వంలోని వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం నిజాయితీగా సంక్షేమ పథకాలు అందజేస్తోందని, పథకాలకు ఆకర్షితులై టీడీపీ నుంచి వైఎస్సార్‌సీపీలో చేరుతున్నారని తెలిపారు. చంద్రబాబు హయాంలో ఏ ఒక్కరికీ మేలు చేయలేదని, ప్రస్తుత ఎన్నికల్లో టీడీపీ నాయకులు ఇంటింటికి వెళ్లి ఓట్లు అడగలేని దుస్థితిలో ఉన్నారని ఎమ్మెల్యే ఎద్దేవాచేశారు. నియోజకవర్గంలో ప్రతి గ్రామంలో వైఎస్సార్‌సీపీ బలంగా ఉందని, ఈ ఎన్నికల్లో తమ విజయాన్ని ఎవరూ ఆపలేరని ధీమా వ్యక్తం చేశారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎంపీటీసీ సభ్యులతో పాటు సర్పంచ్‌లు, ఎంపీపీలు, జెడ్పీటీసీలు వైఎస్సార్‌సీపీ అభ్యర్థులే గెలిచారని గుర్తుచేశారు. 2014 ఎన్నికల్లో చంద్రబాబు డ్వాక్రా మహిళలకు, రైతులకు, నిరుద్యోగులకు హామీలిచ్చి ఏ ఒక్కటి నెరవేర్చలేదని ఆరోపించారు. ఇల్లు లేని ప్రతి ఒక్కరికీ మూడు సెంట్ల స్థలం ఇస్తామని ప్రకటించి.. ఒక సెంటు స్థలం ఇవ్వలేదని విమర్శించారు. ఇప్పుడు మోసపూరిత హామీలతో చంద్రబాబు ప్రజల వద్దకు వస్తున్నారని, ఆయనను ప్రజలు విశ్వసించే పరిస్థితి లేదన్నారు. మేమంతా సిద్ధం పేరుతో సీఎం వైఎస్ జగన్ నిర్వహిస్తున్న సభలను, చంద్రబాబు, లోకేష్ నిర్వహిస్తున్న సభలను చూస్తే ఎవరికి ప్రజాభిమానం, ఆదరణ ఉందో తెలిసి పోతుందన్నారు. సీఎం వైఎస్ జగన్‌కి ప్రజాబలం ఉందని, ఈ ఎన్నికల్లో కూడా వైఎస్సార్‌సీపీకే పట్టం కడుతారని రఘురామిరెడ్డి స్పష్టం చేశారు. సమావేశంలో వ్యవసాయ శాఖ ప్రభుత్వ సలహాదారుడు ఇరగంరెడ్డి తిరుపాల్‌రెడ్డి, ఏపీఐఐసీ డైరెక్టర్ డి.గంగాధర్‌రెడ్డి పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీలో చేరిక

దువ్వూరు: దువ్వూరులో మంగళవారం వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ చిరాకి బాషా ఆధ్వర్యంలో 35 కుటుంబాలకు టీడీపీ నుంచి వైఎస్సార్‌కాంగ్రెస్ పార్టీలో చేరాయి. ఎమ్మెల్యే శెట్టిపల్లె రఘురామిరెడ్డి, రాష్ట్ర వ్యవసాయ సలహాదారుడు ఇరగంరెడ్డి తిరుపాల్ రెడ్డి, నియోకవర్గ సమన్వయకర్త శెట్టిపల్లె నాగిరెడ్డి సమక్షంలో వారికి కండువాలు కాప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సీఎం జగన్ అమలు చేసిన సంక్షేమ పథకాలను, అభివృద్ధిని చూసి వైఎస్సార్‌సీపీలో చేరుతున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కానాల జయచంద్రారెడ్డి, మండల జేసీఎస్ కన్వీనర్ శంకర్‌రెడ్డి, జిల్లా వ్యవసాయ సలహామండలి చైర్మన్ ఓబుళరెడ్డి, వీవీ స్వామి, గోపిరెడ్డి బాబు, శ్రీనివాసులరెడ్డి, బొంతపల్లె వెంకటసుబ్బారెడ్డి, నారుపల్లె అంకిరెడ్డి, తుమ్మల మస్తాన్, చిరాకి గౌస్ బాషా, సయ్యద్ అతావుల్లా, పీవీ రమణయ్య నాయుడు, మాజీ ఎంపీపీ విజయగోపాల్‌రెడ్డి, సర్పంచ్ చెంద్రాయుడు పాల్గొన్నారు.

నేడు కృష్ణంపల్లెలో ఎన్నికల ప్రచారం

మండలంలోని కృష్ణపల్లె గ్రామంలో బుధవారం ఉదయం 6 గంటలకు ఎమ్మెల్యే శెట్టిపల్లె రఘురామిరెడ్డి, ఎమ్మెల్సీ రమేష్‌యాదవ్, నియోజకవర్గ సమన్వయకర్త శెట్టిపల్లె నాగిరెడ్డి ఎన్నికల ప్రచారం నిర్వహిస్తారని ఎంపీపీ కానాల జయచంద్రారెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

బాబు నిర్వాకం.. వృద్ధులకు శాపం

ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాదరెడ్డి



మాట్లాడుతున్న ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాదరెడ్డి

ప్రొద్దుటూరు: మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నిర్వాకం.. వృద్ధులకు శాపంగా మారిందని ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాదరెడ్డి పేర్కొన్నారు. వైఎస్సార్‌సీపీ రాష్ట్ర అదనపు కార్యదర్శి పోరెడ్డి నరసింహారెడ్డి కార్యాలయంలో మంగళవారం ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాదరెడ్డి విలేకరులతో మాట్లాడారు. స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత ఏ ముఖ్యమంత్రి ఆలోచించని రీతిలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్ దివ్యాంగులు, వృద్ధులు, వితంతువులకు ఇంటి వద్దకే వెళ్లి పింఛన్ ఇచ్చే ఏర్పాటు చేశారన్నారు. ఒకటో తేదీన వలంటీర్ల ద్వారా ఈ కార్యక్రమాన్ని దిగ్విజయంగా నిర్వహిస్తున్నారని తెలిపారు. వలంటీర్ల ద్వారా పింఛన్ చెల్లిస్తే పింఛనర్లు ఎక్కడ వైఎస్సార్‌సీపీకి అనుకూలంగా ఓటు వేస్తారోనని చంద్రబాబు, మాజీ రాష్ట్ర ఎన్నికల కమిషనర్ నిమ్మగడ్డ రమేష్ ద్వారా ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదు చేసి అడ్డుకున్నారని ఆరోపించారు.

పింఛనే ఆసరా

దివ్యాంగులు, వితంతువులు, వృద్ధులకు జగనన్న చెల్లిస్తున్న రూ.3 వేలు పింఛనే ఆసరాగా నిలుస్తోందని ఎమ్మెల్యే తెలిపారు. చంద్రబాబు ప్రభుత్వంలో కేవలం రూ.1,000 మాత్రమే పింఛన్ ఇచ్చేవారని, 2019 ఎన్నికలకు ముందు జగన్ ప్రకటించిన తర్వాత పింఛన్‌ను చంద్రబాబు రూ.2 వేలు చేశారన్నారు. ప్రస్తుతం ప్రతి నెల రూ.3 వేలు పింఛన్ చెల్లిస్తున్నారని తెలిపారు. చంద్రబాబు ఫిర్యాదుతో వలంటీర్లను తప్పించి సచివాలయాలకు బాధ్యతలు అప్పగించారన్నారు. లబ్ధిదారులు సచివాలయాలకు వెళ్లి పింఛన్ తీసుకోవాల్సి ఉంటుందని చెప్పారు. చంద్రబాబు పింఛనర్ల ఆగ్రహానికి గురికాక తప్పదని హెచ్చరించారు. పింఛనర్లందరూ మళ్లీ జగన్ మోహన్‌రెడ్డిని ఆశీర్వదించి గెలిపిస్తారని ధీమా వ్యక్తం చేశారు.

జగనన్నకు అండగా జనం

అడుగడుగునా జగనన్నకు అండగా జనం నిలిచారని ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాదరెడ్డి పేర్కొన్నారు. మండలంలోని సోములవారిపల్లె గ్రామ పంచాయతీ ఈశ్వర్‌రెడ్డి నగర్‌లో 1, 2 ఎంపీటీసీల పరిధిలో మంగళవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఎంపీపీ సానబోయిన శేఖర్ యాదవ్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాదరెడ్డి, ఆయన సతీమణి రాచమల్లు రమాదేవి ఎన్నికల ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సోములవారిపల్లె పంచాయతీలో జగనన్న పాలనపై అపూర్వ స్పందన కనిపిస్తోందన్నారు. ఏ ఇంటికి వెళ్లినా తమకు సంక్షేమ పథకాలు అందాయని, సంతోషంగా తమ అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. మళ్లీ జగనన్నకే ఓట్లు వేసి గెలిపిస్తామని చెప్పడం ఆనందంగా ఉందన్నారు. ఎమ్మెల్యేగా తనకు, ఎంపీగా వైఎస్ అవినాష్‌రెడ్డికి ఫ్యాన్ గుర్తుపై ఓట్లు వేసి గెలిపించాలని కోరారు. దారి పొడవునా ఎమ్మెల్యేకు ప్రజలు పూలమాలలు వేసి ఘన స్వాగతం పలికారు. కార్యక్రమంలో సర్పంచ్ మోపూరి ప్రశాంతి, మాజీ సర్పంచ్‌లు గోపిరెడ్డి రమణయ్య, మోతుకూరు సుబ్బారావు, ఎంపీటీసీలు గోటూరు బాలగుర్రమ్మ వెంకటేష్, పల్లా లక్ష్మీదేవి, మాజీ జెడ్పీటీసీ గోర్ల రామలక్ష్మి సుబ్బయ్య యాదవ్, మాజీ ఎంపీటీసీలు సెల్ సుబ్బయ్య, పద్మశాలీయ సేవా సంఘం పట్టణాధ్యక్షుడు శ్రీనివాసులు, బీసీ కార్పొరేషన్ డైరెక్టర్లు ఉప్పర మురళి, తుపాకుల వెంకటరమణ, చౌడం రవీంద్ర, రజక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు పన్నీటి కాశయ్య, ఉపసర్పంచ్ కృష్ణారెడ్డి, మాజీ కౌన్సిలర్ పాతకోట కృష్ణవేణి, కోఆపరేటివ్ స్టోర్స్ అధ్యక్షురాలు కళావతి పాల్గొన్నారు.

నివాళి అర్పించిన ఎమ్మెల్యే

స్థానిక శ్రీనివాసనగర్‌లో స్వప్న పెయింటర్ షాప్ అధినేత సురేష్ తండ్రి లూకయ్య మరణించారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాదరెడ్డి, ఆయన సతీమణి, 26వ వార్డు కౌన్సిలర్ రాచమల్లు రమాదేవి లూకయ్య భౌతిక కాయానికి నివాళి అర్పించారు. వారి కుటుంబ సభ్యులను ఎమ్మెల్యే దంపతులు పరామర్శించి ఓదార్చారు.

ఆడపిల్లలు దేవుడిచ్చిన వరం



ర్యాలీ నిర్వహిస్తున్న వైద్యాధికారులు, సిబ్బంది

ప్రొద్దుటూరు క్రైం: ఆడపిల్లలు తల్లిదండ్రులకు, సమాజానికి దేవుడిచ్చిన వరమని, గర్భస్థ పిండదశలోనే చిదిమివేయకుండా వారిని పుట్టనిద్దాం.. ఎదగనిద్దామని డాక్టర్ నల్లబల్ల హిమబిందు పిలుపునిచ్చారు. సర్వోదయ ఇంటిగ్రేటెడ్ డెవలప్‌మెంట్ సొసైటీ ఆధ్వర్యంలో మంగళవారం పట్టణంలోని వైఎంఆర్ కాలనీలో ఉన్న పట్టణ ఆరోగ్య కేంద్రంలో పీసీ పీఎన్‌డీటీ యాక్ట్‌పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో డాక్టర్ మాట్లాడుతూ ఆడపిల్ల అయినా మగపిల్లవాడైనా ఇద్దరూ సమానమేనని తెలిపారు. లింగవివక్షతతో గర్భస్రావానికి పాల్పడరాదని సూచించారు. అనంతరం పురవీధుల్లో ర్యాలీ నిర్వహించారు. సిర్డ్ సొసైటీ అధ్యక్షుడు ఎంవీ సుబ్బారెడ్డి, ఆరోగ్య కార్యకర్తలు, ఆశాలు, స్థానికులు పాల్గొన్నారు.

ఆరోగ్య శిబిరాలను సద్వినియోగం చేసుకోండి



వైద్యసిబ్బందికి సూచనలిస్తున్న డీపీఎంఓ డాక్టర్ శశిభూషణ్‌రెడ్డి

ప్రొద్దుటూరు క్రైం: ప్రభుత్వం నిర్వహిస్తున్న ఆరోగ్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని డీపీఎంఓ డాక్టర్ శశిభూషన్‌రెడ్డి సూచించారు. మండలంలోని గోపవరం మూడవ సచివాలయం పరిధిలో మంగళవారం వైద్యాధికారి నజీర్‌బాషా ఆధ్వర్యంలో ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాన్ని నిర్వహించారు. వైద్య శిబిరాన్ని పర్యవేక్షణ చేసిన డీపీఎంఓ మాట్లాడుతూ ప్రస్తుతం ఎండలు ఎక్కువగా ఉన్నందున వడ దెబ్బకు గురి కాకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. వైద్యులు సుదేశ, హిమబిందు, రఘురామిరెడ్డి వైద్య సేవలు అందించారు. 356 మంది వివిధ రకాల వ్యాధులకు చికిత్సలు చేయించుకున్నారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్ బీఏ వరప్రసాద్, ఫార్మసీ ఆఫీసర్ శ్రీధర్, ఆరోగ్యమిత్ర సుబ్బలక్ష్మి, హెల్త్ అసిస్టెంట్‌లు చంద్రశేఖర్, సుబ్బయ్య, లక్ష్మీనారాయణ, శ్రీను, సీహెచ్‌ఓలు నాగేంద్ర, గౌతమి, గంగాధర్, తదితులు పాల్గొన్నారు.

ఓటు వజ్రాయుధం



ఓటుహక్కుపై అవగాహన కల్పిస్తున్న ఎన్నికల సిబ్బంది

గోపవరం: ఓటు వజ్రాయుధం లాంటిదని, ప్రతిఒక్కరూ ఓటుహక్కు వినియోగించుకోవాలని సెక్టార్ అధికారి ఇమ్రాన్, బూత్ లెవల్ అధికారి సుజాత కోరారు. మంగళవారం కాలువపల్లెలో ఓటర్లకు అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఓటు వేయడం అందరి హక్కు అన్నారు. పోలింగ్ కేంద్రాలకు వెళ్లలేని వృద్ధులు ఇంటి నుంచి ఓటు వేసే సదుపాయాన్ని ఎన్నికల కమిషన్ కల్పించిందన్నారు. ముఖ్యంగా యువత తమ ఓటుహక్కును విరివిగా వినియోగించుకోవాలని సూచించారు. 18 ఏళ్లు నిండిన యువతీయువకులు ఓటు నమోదు చేసుకోవాలని సూచించారు. ప్రలోభాలకు గురికాకుండా స్వచ్ఛందంగా పోలింగ్ కేంద్రాలకు వెళ్లి ఓటుహక్కు వినియోగించుకోవాలని కోరారు.

ఎన్నికల నియమావళి ఉల్లంఘన.. కేసు నమోదు

బద్వేలు అర్బన్: ఎన్నికల నియమావళి ఉల్లంఘించారని మున్సిపల్ కమిషనర్ ఎం.కృష్ణ ఇచ్చిన ఫిర్యాదు మేరకు అర్బన్ పోలీసుస్టేషన్‌లో ఏపీజీఎఫ్ చైర్మన్ కాకర్ల వెంకటరామిరెడ్డి, మరో ఇద్దరిపై మంగళవారం కేసు నమోదు చేసినట్లు అర్బన్ సీఐ యుగంధర్ తెలిపారు. కాకర్ల నిందుతులు ఎలాంటి అనుమతులు లేకుండా గత నెల 31న ఆర్టీసీ డిపో ప్రాంగణంలో ఒక పార్టీకి మద్దతు తెలపాలని ఉద్యోగులను ప్రేరేపించినట్లు మున్సిపల్ కమిషనర్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశామని తెలిపారు.

వైఎస్ఆర్‌సీపీలో భారీగా చేరికలు



పార్టీ కండువాలను కప్పి ఆహ్వానిస్తున్న ఏపీఎస్ ఆర్‌టీసీ చైర్మన్ అబ్బిరెడ్డి మల్లికార్జునరెడ్డి

వల్లూరు : వల్లూరులో మంగళవారం టీడీపీ నుంచి భారీగా వైఎస్ఆర్‌సీపీలోకి చేరికలు జరిగాయి. టీడీపీకి చెందిన మరియు తటస్థంగా వున్న 48 రజకుల కుటుంబాలు తామంతా వైఎస్ఆర్‌సీపీ వెంట వుంటామంటూ వైఎస్ఆర్‌సీపీ తీర్థం పుచ్చుకున్నాయి. ఈ మేరకు వారికి ఏపీఎస్ ఆర్‌టీసీ రాష్ట్ర చైర్మన్ అబ్బిరెడ్డి మల్లికార్జునరెడ్డి, రాష్ట్ర పరిశ్రమల సలహాదారుడు రాజోలు వీరారెడ్డి వైఎస్ఆర్‌సీపీ కండువాలను కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో నేతలు అమర్‌నాథరెడ్డి, సుబ్బారెడ్డి, శివరామిరెడ్డి, బాల వీరారెడ్డి, విశ్వనాథరెడ్డి, బాలిరెడ్డి, నాగసుబ్బారెడ్డి, ఎంపీటీసీలు సుబ్బరాయుడు, రామకృష్ణారెడ్డి పాల్గొన్నారు.

సంక్షేమ పాలన కావాలంటే మళ్లీ సీఎం జగనే కావాలి

చెన్నూరు : రాష్ట్రంలో తిరిగి సంక్షేమ పాలన కొనసాగాలంటే వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మళ్లీ ముఖ్యమంత్రి కావాలని సీకేదిన్నె జెడ్పీటీసీ నరేన్ రామాంజులురెడ్డి ప్రజలను కోరారు. మంగళవారం చెన్నూరు టౌన్ రాజుల కాలనీ, సరస్వతి నగర్, యానాదికాలనీ, లక్ష్మీనగర్‌లలో ఆయన కార్యకర్తలతో ఇంటింటి ప్రచారం నిర్వహించి మాట్లాడారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజలకు మేలు చేసిందని, ప్రతి కుటుంబంలో మేలు జరిగివుంటేనే మళ్ళీ వైఎస్సార్‌సీపీకి పట్టం కట్టాలన్నారు. ఎమ్మెల్యే పోచంరెడ్డి రవీంద్రనాథ్‌రెడ్డిని, ఎంపీ అవినాష్‌రెడ్డిని ఆశీర్వదించి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆయన ఓటర్లను అభ్యర్థించారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు గుమ్మ రాజేంద్రప్రసాద్‌రెడ్డి, ఎంపీపీ చీర్ల సురేష్‌యాదవ్, జీ ఎస్ భాస్కర్‌రెడ్డి, ఆర్‌వీ ఎస్ఆర్, గణేష్‌రెడ్డి, ముదిరెడ్డి సుబ్బారెడ్డి, జేసీఎస్ మండల కన్వీనర్, టౌన్ కన్వీనర్ నిరంజన్‌రెడ్డి, శ్రీనివాసరాజు, మధుసూదన్‌రెడ్డి పాల్గొన్నారు.

పింఛన్ పంపిణీ చేయాలి

ప్రొద్దుటూరు: దివ్యాంగులకు ఇబ్బంది లేకుండా పింఛన్లను పంపిణీ చేయాలని ఆల్ ఆఫ్ యూ దివ్యాంగుల సేవా సమితి సొసైటీ కన్వీనర్ అఫ్జల్, ఖాజా మొహిద్దీన్, చలపతిరావు తెలిపారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ సచివాలయాల వద్దకు దివ్యాంగులు వెళ్లి పింఛన్లు తెచ్చుకోవాలంటే చాలా ఇబ్బంది అని, పట్టణంలో దాదాపు 10 నుంచి 13 సచివాలయాలు మొదటి అంతస్తులో ఉన్నాయని తెలిపారు. మొదటి అంతస్తులో ఉన్న సచివాలయాల వద్ద దివ్యాంగులకు, వృద్ధులకు సచివాలయ సిబ్బంది కిందికి వచ్చి పింఛన్లు పంపిణీ చేసేలా అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు.

డాక్టర్ ప్రభాకర్‌కు ఉగాది నంది అవార్డు



ప్రొద్దుటూరు కల్చరల్ : పట్టణానికి చెందిన ప్రముఖ రచయిత డాక్టర్ ఎం.ప్రభాకర్‌కు ఉగాది స్వర్ణ నంది అవార్డుకు ఎంపికయ్యారు. ఈ నెల 14న హైదరాబాద్‌లోని డాక్టర్ దేవులపల్లి రామానుజరావు కళామందిర్ తెలంగాణ సరస్వత పరిషత్తు భవనంలో ఆదర్శ కళానిలయం ఆధ్వర్యంలో నిర్వహించే కార్యక్రమంలో ఆయన అవార్డు అందుకోనున్నారు. అసెంబ్లీ విప్ గడికోట శ్రీకాంత్‌రెడ్డి వద్ద ఓఎస్డీగా విధులు నిర్వహిస్తున్న ప్రభాకర్ ఈ వార్డుకు ఎన్నికకావడంతో పట్టణవాసులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

విద్యుత్ సరఫరాకు అంతరాయం

పోరుమామిళ్ల: బుధవారం నుంచి శనివారం వరకు నాలుగు రోజులు విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగుతుందని, వినియోగదారులు సహకరించాలని మైదుకూరు డివిజన్ ఈఈ, పోరుమామిళ్ల ఏఈ వెంకట మహేష్ కోరారు. మంగళవారం వారు మాట్లాడుతూ తలమంచిపట్నం 400 కేవీ సబ్‌స్టేషన్‌లో బే ఎక్స్‌టెన్షన్ పనులు జరుగుతున్నాయని తెలిపారు. దీంతో డివిజన్ పరిధిలోని పోరుమామిళ్ల, కలసపాడు, బి.మఠం సబ్‌స్టేషన్‌లకు కడప 220 కేవీ సబ్‌స్టేషన్ నుంచి విద్యుత్ సరఫరా జరుగుతుందన్నారు. అందువల్ల సరఫరాలో అంతరాయం కలిగితే వినియోగదారులు సహకరించాలన్నారు.

జగనన్నతోనే సంక్షేమం సాధ్యం



వృద్ధురాలిని పలుకరిస్తున్న ఆదిత్యరెడ్డి

బి.కోడూరు: ప్రజల సంక్షేమం జగనన్న ప్రభుత్వంతోనే సాధ్యమని వైఎస్సార్‌సీపీ నియోజకవర్గ యువ నాయకులు దేవసానిఆదిత్యరెడ్డి పేర్కొన్నారు. మంగళవారం మండలంలోని సిద్ధుగారిపల్లె, మూలవారిపల్లె, పందిపీడు, మేకవారిపల్లె ఎస్సీకాలనీలో వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు రామకృష్ణారెడ్డి, మండల ఉపాధ్యక్షుడు చంద్రశేఖర్ రెడ్డి, సర్పంచ్ లక్ష్మీనరసారెడ్డి ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2014 ఎన్నికల సమయంలో టీడీపీ అధినేత చంద్రబాబు మేనిఫెస్టోలో 600 హామీలిచ్చి అధికారంలోకి వచ్చాక ఒక్క హామీని కూడా అమలు చేయకుండా ప్రజలను మోసం చేశారని మండిపడ్డారు. ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో మళ్లీ బూటకపు హామీలతో ప్రజల వద్దకు వస్తున్నారన్నారు. రాబోయే ఎన్నికల్లో చంద్రబాబుకు గుణపాఠం చెప్పాలని పిలుపునిచ్చారు. విద్య, వైద్య రంగాలతో పాటు మహిళా, రైతు సంక్షేమానికి ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి పెద్దపీట వేశారని కొనియాడారు. అవ్వాతాతల ముఖాల్లో ఆనందాన్ని నింపేందుకు వలంటరీ వ్యవస్థను తీసుకువచ్చి ఇంటింటికి పెన్షన్ ఇచ్చి అవ్వాతాతల ముఖాల్లో ఆనందం నింపారన్నారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ దావీదు, సర్పంచ్‌లు జయరామిరెడ్డి, మునిరెడ్డి, మాజీ సర్పంచ్‌లు తిరుపతిరెడ్డి, సుబ్బిరెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకులు రుద్రవరం రాము, రమణారెడ్డి, వెంకటసుబ్బారెడ్డి, ప్రహల్లాదరెడ్డి, రామిరెడ్డి, సిద్దేశ్వర్‌రెడ్డి, పద్మనాభరెడ్డి, ఉప సర్పంచ్ శివారెడ్డి, ఓబుల్‌రెడ్డి, పోలిరెడ్డి, రామసుబ్బారెడ్డి, వైఎస్సార్‌సీపీ అభిమానులు పాల్గొన్నారు.

వలంటీర్ల రాజీనామా



రాజీనామా పత్రాలు చూపుతున్న వలంటీర్లు

ప్రొద్దుటూరు: మున్సిపాలిటీ పరిధిలోని రెండో వార్డు సచివాలయం పరిధిలోని 23 మంది వలంటీర్లు తమ పదవులకు మంగళవారం రాజీనామా చేశారు. రాజీనామా పత్రాలను వార్డు అడ్మిన్ సెక్రటరీకి అందించారు. వారు మాట్లాడుతూ తమను సేవలు ప్రజలకు అందకుండా నిలిపివేయడంతో రాజీనామా చేస్తున్నట్లు తెలిపారు. తాము తమ సేవలను అర్ధాంతరంగా నిలిపివేయడం బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు.

బద్వేలు అర్బన్: మున్సిపాలిటీ పరిధిలోని దూదేకులవీధి సచివాలయంలోని 7వ వార్డులో పనిచేస్తున్న 10 మంది వలంటీర్లు మంగళవారం స్వచ్ఛందంగా రాజీనామా చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తాము నాలుగేళ్లగా గౌరవ వేతనంతో స్వచ్ఛందంగా ప్రజలకు సేవ చేస్తూ ప్రభుత్వం సూచించిన ప్రతి పనిని పార్టీలకు అతీతంగా బాధ్యతగా నెరవేర్చామన్నారు. కరోనా విపత్కర సమయంలోనూ ప్రాణాలు పణంగా పెట్టి సేవలందించామని తెలిపారు. అయితే టీడీపీ, జనసేన అధ్యక్షులు చంద్రబాబు, పవన్‌కల్యాణ్ తమను దేశద్రోహులు, నేరగాళ్లు అంటూ అవమానించినా తమ సేవలు వదిలేయలేదని తెలిపారు.

ప్రతి హామీని అమలు చేశాం

ఎమ్మెల్సీ డీసీగోవిందరెడ్డి



ప్రచారం నిర్వహిస్తున్న ఎమ్మెల్సీ డీసీ గోవిందరెడ్డి



విద్యానగర్‌లో ప్రచారం ఎమ్మెల్యే డాక్టర్ సుధ

బద్వేలు అర్బన్/ గోపవరం: 2019 ఎన్నికల ముందు వైఎస్సార్ కాంగ్రెస్‌పార్టీ ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని అమలు చేశామని ఎమ్మెల్సీ డీసీ గోవిందరెడ్డి పేర్కొన్నారు. మంగళవారం సాయంత్రం మండలంలోని బ్రాహ్మణపల్లె, బ్రాహ్మణపల్లె దళితవాడలలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఎమ్మెల్యే అభ్యర్థిగా డాక్టర్ సుధ, ఎంపీ అభ్యర్థి వైఎస్ అవినాష్‌రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. డ్వాక్రా మహిళలకు ఇచ్చిన మాట ప్రకారం నాలుగు విడతల్లో రుణమాఫీ చేసి వారి ఖాతాల్లో నగదు జమ చేయడం జరిగిందన్నారు. అలాగే మహిళలు ఆర్థికంగా నిలబెట్టేందుకు ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి అమ్మఒడి, వైఎస్సార్ ఆసరా, చేయూత పథకాల ద్వారా కోట్ల రూపాయలు వారి ఖాతాల్లో జమ చేశారని తెలిపారు. ముఖ్యమంత్రిని వైఎస్‌జగన్‌మోహన్‌రెడ్డిని నేరుగా ఎదుర్కోలేక చంద్రబాబు, పవన్‌కల్యాణ్, బీజేపీతో జతకట్టి మరోసారి మోసపూరిత వాగ్దానాలతో ప్రజల వద్దకు వస్తున్నారని, వారి మాటలు ఎవరూ నమ్మవద్దని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. సంక్షేమ పథకాలు కొనసాగాలంటే మరోసారి జగనన్నను ముఖ్యమంత్రిగా చేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ప్రతి నెల ఒకటో తేదీన వృద్ధులకు, దివ్యాంగులకు తెల్లవారేసరికి తలుపు తప్పి వలంటీర్లు పింఛన్ అందజేసే వారని తెలిపారు. రాష్ట్ర మాజీ ఎన్నికల కమిషనర్ నిమ్మగడ్డ రమేష్ ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదు చేసి వలంటరీ వ్యవస్థను పక్కన పెట్టడంతో పింఛన్‌ల కోసం లబ్ధిదారులు ఇబ్బందులు పడాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు మల్లికార్జునరెడ్డి, సింగిల్‌విండో అధ్యక్షుడు వేణుగోపాల్‌రెడ్డి, జేసీఎస్ కన్వీనర్ పుల్లయ్య, సర్పంచ్‌లు కలువాయిలక్ష్మిదేవి, రాధాకృష్ణారెడ్డి, మల్లెంకొండ చైర్మన్ గోవిందరెడ్డి, పార్టీ నాయకులు కె.వెంకటేశ్వర్‌రెడ్డి, కుప్పాలశ్రీరాములు, పి.వెంకటేశ్వర్‌రెడ్డి, కొండారెడ్డి, రవికుమార్‌రెడ్డి, హరిక్రిష్ణారెడ్డి, సాంబశివారెడ్డి, పి.వెంకటసుబ్బయ్య, కె.రమణారెడ్డి, నరసింహారెడ్డి, వెంకటేష్, ఎస్సీ సెల్ కన్వీనర్ తిరుపాలు తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీ ప్రభుత్వాన్ని ఆశీర్వదించండి

అర్హతే ప్రామాణికంగా అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలను అందజేసి మేలు చేసిన వైఎస్సార్‌సీపీ ప్రభుత్వాన్ని మరోసారి ఆశీర్వదించాలని ఎమ్మెల్యే డాక్టర్ సుధ, నియోజకవర్గ ఎన్నికల పరిశీలకులు నిమ్మకాయల సుధాకర్‌రెడ్డి కోరారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా మంగళవారం మున్సిపాలిటీ పరిధిలోని 19వ వార్డులోని విద్యానగర్‌లో ప్రజాదీవెన కార్యక్రమం నిర్వహించారు. గత టీడీపీ ప్రభుత్వ పాలనను, ప్రస్తుత వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ పాలన మధ్య తేడాలను ప్రజలకు వివరించి ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2014 ఎన్నికల సమయంలో పొదుపు మహిళల, రైతు రుణాలు మాఫీ చేస్తామని హామీ ఇచ్చిన చంద్రబాబు అధికారంలోకి వచ్చాక ఆ హామీలను నెరవేర్చకుండా మహిళలను, రైతులను మోసం చేశారని విమర్శించారు. రాష్ట్రంలో వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అధికారంలోకి వచ్చిన తర్వాత రైతుల, మహిళల సంక్షేమం కోసం అహర్నిశలు శ్రమిస్తున్నారని కొనియాడారు. చంద్రబాబు ఎన్ని కుట్రలు పన్నినా వైఎస్సార్‌సీపీ విజయాన్ని ఆపలేరని స్పష్టం చేశారు. కార్యక్రమంలో ఆయా కార్పొరేషన్ల డైరెక్టర్లు సుందర్‌రామిరెడ్డి, బాలమునిరెడ్డి, వైవీయూ పాలక మండలి సభ్యులు కొండపల్లి సుబ్బారావు, మున్సిపల్ వైస్‌చైర్మన్లు గోపాలస్వామి, సాయికృష్ణ, వైఎస్సార్‌సీపీ జిల్లా కార్యదర్శి యద్దారెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సుబ్బారెడ్డి, ఆయా వార్డుల కౌన్సిలర్లు దుద్దుకూరు సత్యనారాయణ, నాగేశ్వర్‌రావు, మౌలాలి, ముంతాజ్, రజనీకాంత్, బాబు, నియోజకవర్గ అధికార ప్రతినిధి ఎస్.వెంకటేశ్వర్లు, యాదవ సంఘం అధ్యక్షులు బుర్రిరాజాయాదవ్, ఎస్సీ సెల్ నాయకులు నారాయణ, వార్డుల ఇన్‌చార్జిలు పాల్గొన్నారు.